అవయవధాత కుటుంబానికి 1.50 లక్షలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - టెక్కలి : గ్రామ పంచాయతీలో కాంట్రాక్ట్ ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్న సంతబొమ్మాలి మండలం గొల్ల సీతాపురం గ్రామానికి చెందిన బొమ్మాలి బాలరాజు ఇటీవలే విద్యుత్ పోల్ నుండి జారి కింద పడడంతో దురదృష్టవశాత్తు తలకు గాయమై, చివరికి బ్రెయిన్ డెడ్ అయ్యి మృతి చెంది అవయవధాతగా నిలిచిన విషయం తెలిసిందే. వీళ్ళ కుటుంబ పరిస్థితిని తెలుసుకొని టెక్కలి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సహకారముతో మంగళవారం 1,50,000 ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ బాలరాజు చాలా మంచి వ్యక్తిని అలాంటి వ్యక్తి మరణించడం మాకు చాలా బాధగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది జూన్ 15 నాటికి మొదటి షిప్ : మూలపేట పోర్ట్ వద్ద ప్రకటించిన మంత్రి అచ్చం నాయుడు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాలి మండలం మూలపేట పోర్టులో, వచ్చే ఏడాది జూన్ 15 నాటికి మొదటి షిప్ వస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ, మత్స్య శాఖా, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం సాయంత్రం మూలపేటలో పోర్టు అధి కారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోర్టు పూర్తి పనులు నిర్వాహనకు 3500 ఎకరాలు భూమి అవసరం ఉంటుందని ఆయన అన్నారు. ఈ సర్వే నిమిత్తం సంబంధిత అధికారులు సర్వే చేసి నివేదిక ఇస్తారని, దీంట్లో ఎవరు ప్రమేయం ఉండదని ఆయన అన్నారు. అలాగే పోర్టు యాజమాన్యంతో కొద్దిరోజుల్లో మాట్లాడి, పూర్తి సమాచారం తీసుకొని మిగతా పనులు శరవేగంగా జరిగేటట్లు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, జిల్లా ఎస్పీ, ఆర్డీవో,సంతబొమ్మాళి తహశీల్దార్ ప్రవీణ్, మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మినీజాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లో భాగంగా పలాస నియోజకవర్గానికి సంబంధించి పలాస డా.కణితీస్ ప్రభుత్వ ఐటిఐ ఆవరణలో నిర్వహించిన మినీ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ మినీ జాబ్ మేళాకు నాలుగు ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా 137 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 48 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.జవహర్ మాట్లాడుతూ మినీ జాబ్ మేళాకు హాజరైన ప్రతి నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పేస్‌మెంట్ అధికారి వంశీక్రిష్ణ మాట్లాడుతూ గతంలో నిరుద్యోగులు కంపెనీల చుట్టూ తిరుగుతూ నిరీక్షణ చేయాల్సి వచ్చేదని, కాని నేడు నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కంపెనీలే మనవద్దకు వచ్చి వారికి కావాల్సిన అభ్యర్థులను ఎంపిక చేసే పరిస్థితులు మెరుగు పడ్డాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అధికారి రవికుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సోమేశ్వర రావు, తేజేశ్వరరావు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వంద రోజుల్లోనే సంతృప్తికర పాలన
ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు సంతృప్తికర పాలనందుతోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని 18వ వార్డు కృష్ణా పార్కు జంక్షన్ లో మంగళవారం ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న ఇది మంచి ప్రభుత్వమని 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం! ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందిస్తుందన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయల తోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిర్లంగి ఉమా మహేశ్వర రావు, పైడి వేణు గోపాలం, టీడీపీ నాయకులు మాదార పు వెంకటేష్, తదితరులు కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకి ఇది మంచి ప్రభుత్వం
కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - టెక్కలి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయనశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాలు మేరకు మంగళవారం టెక్కలి మండలం అయోధ్యపురం పంచాయతీ సచివాలయం పరిధిలో కంట్రగడ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. 100 రోజులలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గున్న వెంకటరమణ, నగేష్, మహేష్, పంచాయతీ సెక్రటరీ హరి, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని, సమాజంలో ఆడ, మగ అనే లింగబేధం ఉండరాదని రెవెన్యూ డివిజనల్ అధికారి సి. హెచ్.రంగయ్య అన్నారు. మంగళవారం ఆర్.డి.ఓ ఛాంబర్ లో లింగ నిష్పత్తి, లింగ నిర్ధారణ (పి.సి.పి.ఎన్.డి.టి) చట్టం అములుపై సబ్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం రెవెన్యూ డివిజినల్ అధికారి అధ్యక్షతన జరిగింది. రెవెన్యూ డివిజినల్ అధికారి మాట్లాడుతూ కేంద్రాలలో సీసీ కెమెరాల పనితీరు పర్యవేక్షించాలని, ఆన్లైన్లో అప్లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బాల బాలికలు ఇద్దరూ సమానమే అని ప్రతి ఒక్కరూ గ్రహించాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, అలా చేసేవారికి చట్టరీత్యా శిక్షలు తప్పవని అన్నారు. దీనిపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కానింగ్ కేంద్రాలు లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి బహిర్గతం చేస్తున్న వారి పై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారి సిహెచ్ రంగయ్య మంగళవారం నిర్వహించిన సమావేశం అనంతరం స్థానిక 80 ఫీట్ రోడ్ లో గల వందాన హాస్పిటల్ లో పిసిపిఎన్డిటి నిర్వహణపై కమిటీ సభ్యులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆసుపత్రిలో పిసిపిఎన్డిటి నిబంధనలకు లోబడి అమలవుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు.

స్వర్ణాంధ్ర 2047 యాప్ లో అందరూ భాగస్వాములు

కావాలి : కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 ఒక యాప్ ప్రవేశపెట్టిందని అందులో స్వర్ణాంధ్రకు సంబంధించిన కొన్ని ప్రశ్నలు ఉంటాయని వాటిని పూరించి మీ అభిప్రాయం తెలియజేసి భాగస్వాములవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు వైద్యఆరోగ్య అధికారి డా.టి.శ్రీకాంత్, స్వీప్ ఎన్.జి.ఓ కె.రమణమూర్తి, స్వచ్ఛంద సేవకులు మంత్రి వెంకట స్వామి, జి.జి.హెచ్ డా.విద్యాసాగర్, గైనకాలజిస్ట్ డా. స్వర్ణలత. రేడియాలాజిస్ట్ డా.రాజేష్ కుమార్ ప్రధాన, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాలమాన్ సింగ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. పైడపు నాయుడు, డి.పి.ఎమ్ సురేష్ కుమార్, అడ్వకేట్ విజయలక్ష్మి, పిసిపిఎన్డి టి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఆదుకునేందుకే వన్ స్టాప్ సెంటర్
ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలోని మహిళలను, బాలికలను ఆదుకునేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేశారని, నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆడపిల్లలను చదివిద్దాం - ఆడపిల్లలను రక్షిద్దాం అనే అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మహిళలకు, బాలలకు రక్షణ కరువు అయ్యిందని, బయట జరిగే ఆకృత్యాలను ఎదుర్కొనేందుకు చదువు వల్లే సాధ్యమవుతుందని ఈ వన్ స్టాప్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తిని సోషల్ మీడియా కౌన్సిలర్, సువ్వారి ప్రియదర్శిని, శ్రీకాకుళం, మహిళా పోలీస్ స్టేషన్, ఏఎస్ఐ, రేణుకా కుమారి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్. సత్యనారాయణ, టిడిపి నాయకులు, శిమ్మ చంద్రశేఖర్, మెండ రాంబాబు, గొద్దు చిట్టిబాబు, బలగ ప్రహర్షకుమార్, పుచ్చల కవిత పాల్గొన్నారు.

ఎన్‌సీసీ వల్ల దేశభక్తి పెరుగుతుంది

విశాలాంధ్ర - టెక్కలి : ఎన్ సిసి వల్ల దేశభక్తి పెరుగుతుందని టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులకు ఎన్ సిసి ఎంపికలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఎన్ సిసి లో విద్యార్థులు ప్రవేశించడం వల్ల చదువుతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణ, శారీరక, మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత ఆత్మరక్షణ వృద్ధి చెందుతుందన్నారు. కళాశాల ప్రాంగణంలో సైతం క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించుటకు అవకాశం కలుగుతుందన్నారు. ఎన్సిసి సర్టిఫికేట్ వల్ల ఉన్నత చదువుతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు కలుగుతాయన్నారు. ఈ ఎన్సిసి ఎంపికలో 271 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో 35 మందికి ఎంపిక చేసి 7 గురిని రిజర్వ్ లో ఉంచినట్లు తెలిపారు. ఈ ఎంపికలలో శ్రీకాకుళం 14 బెటాలియన్ సుబేదార్ సి. రవికుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ఎల్టి టి.మురళీమోహనరావు, హవల్దార్ జి.ఎన్.రెడ్డి, నాయక్ సుబేదార్, ఎన్సిసి ట్రైనర్ ఎన్.భుజంగరావు, పిడిలు ఎస్.లక్ష్మణమూర్తి, జె.తేజశ్వరిలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడు ద్రావణం తయారీపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - కవిటి : మండలంలో గల గొర్లెపాడు యూనిట్లో గల ఖాజురు గ్రామంలో రామలింగేశ్వర మహిళా సంఘ సభ్యులతో వరి చేనుకు ఉపయోగించే పోటాష్ ఎరువుకు బదులుగా ప్రకృతి పద్ధతిలో జిల్లేడు ఆకులతో తయారీ చేసే జిల్లేడు ద్రావణం తయారు చేసే విధానం పై రైతులకు అవగాహన కలిగించారు. యూనిట్ ఇన్‌చార్జి తులసయ్య ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. రూపాయి ఖర్చు లేకుండా పోటాష్ ఎరువు కి బదులుగా జీరో బడ్జెట్ తో జిల్లేడు ద్రావణం తయారుచేసి వరి పంటకు పిచికారి చేయడం వలన తెగులను నివారించడంతోపాటు మంచి ఫలితాలను లభిస్తాయని వివరించారు. జిల్లేడు ద్రావణం తయారీ విధానం 200 మీటర్ల నీటిలో 20 కేజీల జిల్లేడు ఆకులు, 10 లీటర్ల గోమూత్రం మూడు రోజులు మొరగపెట్టి ఏడు రోజుల లోపల పంటకు పిచికారి చేసుకోవాలని తెలిపారు. ప్రకృతి పద్ధతిలో వ్యవసాయం చేయడం వలన పంటకు మరియు భూమికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు స్వాతి, దేవి, రైతులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర - టెక్కలి : నియోజక వర్గానికి చెందిన పట్టుపురం గ్రామంలో ఉన్న కొత్తకోట కృష్ణారావు, కొత్తకోట వెంకటరమణ మంగళ వారం నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో కింజరాపు అచ్చెన్నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని మంత్రి అచ్చెన్న కి అందజేశారు.

రైల్ల సాధన కమిటీ అధ్యక్షునిగా రాంబుడ్డి గణపతి

విశాలాంధ్ర - సోంపేట : బారువ రైల్వేస్టేషన్ రైల్ల సాధన కమిటీ అధ్యక్షునిగా రాంబుడ్డి గణపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బారువ సర్పంచ్ ఎర్ర రజని, బదకల మోహనరావు, ఉత్తరాల బ్రహ్మానందం, శిలగాన భాస్కరరావు, దున్న సత్యం ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రత్నాల శ్రీనివాసరావు, కన్వీనర్లుగా మడ్డు కుమార్‌లతో పాటు మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుని అనేక గ్రామాలకు కేంద్రమైన బారువ రైల్వేస్టేషన్‌లో ముఖ్యమైన రైళ్ల హాల్టు కోసం పోరాడేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు జరిగిన సమావేశంలో అనేక గ్రామాల నుంచి ప్రజా ప్రతినిధులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొర్లాంలోసమావేశాన్ని విజయవంతం చేశారు.

రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపికైన చంద్రకళ!

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని, గోక వలస చంద్రకళ రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపికైందని పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం, ఎస్. సాయి శ్రీనివాస్ శర్మ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన జిల్లాస్థాయి ఈత పోటీల్లో ప్రతిభ కనబరిచిన చంద్రకళ రాష్ట్ర స్థాయికి ఎదిగిందన్నారు. ఈత పోటీల్లో తర్ఫీదిచ్చిన కె. గణపతి రావుకు, చంద్రకళకు, సాయి శ్రీనివాస్ శర్మ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కృష్ణ కుమార్, రామారావు, రాజేంద్ర నాయుడు, సుధాకర్, సాయి శంకర్, లక్ష్మణరావు, రమణారావు, ఆనందరావు, రమేష్, గణేష్, మూర్తి, భారతి, ఉమారాణి, సంధ్యారాణి, తులసి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అక్కురాడలో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్ర ప్రభుత్వం వారానికి రెండు రోజులు పాటు ఏర్పాటు చేస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమం జలుమూరు మండలం పాగోడు ఆక్కురాడ రైతు సేవ కేంద్రాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి కొంక్యాన సురేష్ మాట్లాడుతూ రైతులు అవసరాల నిమిత్తం ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకర మైనదని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించడం సూక్ష్మ నీటిపారుదల పద్ధతులు ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడం కోసం పలు విషయాలను వివరించారు. మెట్ట ప్రాంతాల్లో నీటి అద్దం చుట్టుకునే చర్యలు గూర్చి అవగాహన కల్పించారు.

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగం

విశాలాంధ్ర - టెక్కలి : స్థానిక శ్రీ శిరిడి సాయి ఐటిఐ కళాశాలలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి నాగభూషణం, ఒకేషనల్ ట్రైనర్ బి సూర్యనారాయణ, రవి పాల్గొని మాట్లాడుతూ నైపుణ్యం ఉంటే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందని అన్నారు.

కాకినాడ ఆదిత్యలో మెగా రక్త దాన శిబిరం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా రక్త దాన శిబిరాన్ని ఎంఎల్ఏ గొండు శంకర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు ప్రారంభించారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె. శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గొండు శంకర్ మాట్లాడుతూ అన్ని దానాలలో రక్త దానం గొప్పదని అలాంటి రక్త దానంకు ముందుకు వచ్చిన విద్యార్థినిలను అభినందించారు జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఖాన్ విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ యువత అపోహలు వీడి రక్తదానానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వలన ఆరోగ్య సమస్యలు రావని, నూతనోత్సాహంతో ఉంటారన్నారు. పురుషులు కూడా రక్త దానానికి వెనుకడుగు వేస్తున్న తరుణంలో కూడా వీరికి ధీటుగా సుమారు వంద మంది అమ్మాయిలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ రక్తపు బొట్టు ను అందించటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో రక్త నిల్వల కొరత అధికంగా ఉందని ఇలాంటి తరుణంలో కాకినాడ ఆదిత్య యాజమాన్యం ముందుకు రావడం గర్వకారణమన్నారు. చక్రవర్తి, శివశంకర్ లు మాట్లాడుతూ విద్యతో పాటు సేవలు లో కూడా మా విధ్యార్థినిలు ముందుంటారని, ఎన్.ఎస్.ఎస్ దినోత్సవం లో భాగంగా ఈ మహెూత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టటం ఆనందదాయకమన్నారు.కార్యక్రమం అనంతరం కళాశాల ఆవరణలో మొక్కను నాటేరు,ఈ సందర్భంగా కళాశాల అధినేత డా.ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డా.సుగునా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్ నాయుడు లు రక్తపు బొట్టును అందించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వేణు, ఎన్ఎస్ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్‌లో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవుదాం
మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : మహాత్మా గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన దేశ అభివృద్ధి లక్ష్య సాధనలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ లో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవుదామని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు అన్నారు. మంగళవారం పర్యాటక శాఖ, నగరపాలక సంస్థ, ప్రభుత్వం జూనియర్ బాలికల కళాశాల సంయుక్తగా స్వచ్ఛతా హీ సేవా, ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వం జూనియర్ బాలికల కళాశాల నుండి ఏడు రోడ్ల కూడలి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల క్రితమే స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రవేశ పెట్టిందని తద్వారా ప్రజల్లో పారిశుధ్యంపై మంచి అవగాహన కలిగిందన్నారు. మన ఇంటితో పాటు మన పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ర్యాలీ నిర్వహించి అనంతరం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ హెరిటేజ్ వాక్ లో జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణరావు, ప్రభుత్వ. జూనియర్ కళాశాల (బాలికలు) ప్రిన్సిపాల్ ఎం కృష్ణవేణి, లెక్చరర్స్ కె అప్పారావు. బి అప్పారావు, ఇంటెక్ కన్వీనర్ డాక్టర్ రాధా ప్రసాద్, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ డి రమేష్మహబుల్లా ఖాన్ హాజరయ్యారు, కళాశాల విద్యార్థినిలు హాజరయ్యారు.

సాంకేతికతతోనే అధిక దిగుబడులు : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ (గార) : వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకొని అవగాహన పెంచుకోవడం ద్వారా పంటలను సాగు చేసే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం మండలంలోని శాలిహుండంలో సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువుల యజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్యం పద్ధతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం అందించేలా 'పొలం పిలుస్తోంది రా' కార్యక్రమాలలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న సాంకేతిక పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, ఉత్పత్తితో పాటు రైతులకు ఆదాయం పెరుగుదలకు వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని అమలు చేయనున్నామని, ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఖరీఫ్, రబీ సీజన్‌లలో నాలుగు నెలలపాటు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రతిపాదించారు. సాగు రైతులకు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ఉన్న సందేహాలు నివృత్తి చేయాలని, సలహాలు, సూచనలు అందించాలన్నారు. ప్రతి మంగళ, బుధవారం ఉదయం, సాయంత్రం వారానికి 4 గ్రామాలు, మొత్తం మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పొలం పొలుస్తోంది కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి శ్రీధర్, మండల కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రమ శిక్షణతో విద్యను నేర్చుకోవాలి : ప్రిన్సిపాల్ పట్నాయక్

విశాలాంధ్ర - హిరమండలం : విద్యార్థులంతా క్రమ శిక్షణ తో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హిరమండలం ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఈశ్వర సత్యనారాయణ పట్నాయక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం హిరమండలం ప్రభుత్వజూనియర్ కళాశాల లో ఇంటర్ మొదటి సంత్సరం లో జాయిన్ అయినవిద్యార్థుల కు ఇంటర్ ద్వితీయ సంత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ప్రెసర్స్ దే కార్యక్రమంను ఘనంగా నిర్వహించి బదిలీ పై వెళ్లిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్నాయక్ మాట్లాడుతూ ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాయిన్ అయ్యారు కాబట్టి క్రమ శిక్షణతో చదివి ఉన్నత ఉద్యోగం లో స్థిరపడి కళాశాల పేరు ప్రఖ్యాతలను తల్లిదండ్రులకు ఉన్న ఊరు కీ మంచి పేరు తీసుకు రావాలని కోరారు. విద్యార్థికి ఇంటర్ విద్యా ఎంతో కీలకం అని ఈ విద్యా తోనే విద్యార్థి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొన్ని సంస్కృతి క కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి
జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రానున్న 24 గంటల్లో జిల్లా వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ మాట్లాడారు. జిల్లాలోని నదులు, వాగుల్లో ప్రవాహం పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాజ్ వే, వంతెనలపై నీరు ప్రవహించే చోట్ల పాదచారులు, వాహన చోదకులను నియంత్రించాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. తీర ప్రాంత మండలాల్లో మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళరాదని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ నెం:08942-240557 ఏర్పాటు చేశామని, ప్రజలు అత్యవసర సమయంలో ఫోన్ చేయాలని, సిబ్బంది వెంటనే అప్రమత్తమై తగు సహాయం చేస్తారని అన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేయాలని చెప్పారు. ప్రభుత్వ అధికారులకు సెలవులను పూర్తిగా రద్దు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఆధునీకరణ సేద్యంపై దృష్టి సారించాలి : రైతులకు ఎమ్మెల్యే బగ్గు సూచన

విశాలాంధ్ర - పోలాకి : ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక సేద్యంపై దృష్టి సారించాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి రైతులకు సూచించారు. మండలంలోమంగళవారం తలసముద్రంలో పొలం పిలు స్తుంది కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడారు. వ్యవసాయని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తుంది కార్య క్రమం నిర్వహిస్తుందని, రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమం ద్వారా రైతులకు సాంకేతికపరమైన మరియు శాస్త్రీయమైన సలహాలను వ్యవసాయ శాఖ అందిస్తున్నట్లు తెలిపారు. అధిక దిగుబడి సాధించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందని అన్నారు. అదే విధంగా భూసార పెంపొందించే విధంగా పచ్చిరొట్ట ఎరువులు వినియోగాన్ని పెంచి, రసాయన ఎరువులు వినియోగాన్ని బాగా తగ్గించి ఆరోగ్యకరమైన పంటను ఉత్పత్తి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయంలో యాంత్రికరణ ప్రాధాన్యతను వివరిస్తూ డ్రోన్లు వినియోగాన్ని పెంచాలని రైతుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ డోల జగన్మోహన్, వ్యవసాయ శాఖ అధికారులు రవీంద్ర భారతి, చిరంజీవి, నియోజక జనసేన ఇన్చార్జి బలగ ప్రవీణ్ కుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కరరావు, కూటమి నాయకులు, స్థానిక నాయకులు భావన ప్రసాదరావు, పోతల రమేష్, కార్యకర్తలు, వ్యవసాయ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడే జలుమూరు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - జలుమూరు : మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10:30 గంటలకు మండల అధ్యక్షులు వాన గోపి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో పి.ఉమామహేశ్వర తెలిపారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, జిల్లా ప్రాదేసుకు సభ్యురాలు మండ విజయశాంతి, రాంబాబు పాల్గొంటారని, ఈ సమావేశానికి హాజరైన ప్రతి అధికారి పూర్తిస్థాయి సమాచారంతో పాల్గొవాలని ఆయన కోరారు. సర్పంచులు మండల ప్రాదేశిక సభ్యులు పాల్గొనాలని కోరారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ సేవా పథకం యొక్క అవశ్యకత, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ మూడు ప్రాథమిక విభాగాలని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంఘం సేవ చేసేందుకు వినియోగించుకోవాలని, సమాజ సేవ చేయడం ద్వారా ప్రభుత్వ ప్రోత్సహాలు జాతీయ అవార్డులు దక్కే అవకాశముందని, విద్యార్థులంతా సేవా భావంతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సమాజ సేవ చేపట్టాలన్నారు.

అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సీర రమణయ్య

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : కూటమి ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన కార్పొరేషన్ పదవుల్లో శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు పంచాయతీ రాయిపాడు గ్రామానికి చెందిన సీర రమణయ్యకు అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమించారు. ఈయన మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారు. గడిచిన ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసినందుకు పార్టీ గుర్తించినట్లు తెలుస్తుంది. రమణయ్య రాగోలు సర్పంచ్ గా, శ్రీకాకుళం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా, మండల పార్టీ అధ్యక్షులుగా పలు సేవలు అందించారు. నిబద్ధత కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన ఈయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పలు కుటుంబాలను మామిడి శ్రీకాంత్ పరామర్శ

విశాలాంధ్ర-కొత్తూరు : అనారోగ్యాలతో బాధపడుతున్న పలు పలు కుటుంబాలను వైసిపి రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ పరామర్శలు చేశారు. దివంగత మాజీ ఎంపీపీ గోగుల చెల్లంనాయుడు సోదరి భోగాపురపు అరుద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె కుట్నంబాన్ని మామిడి పరామర్శించారు అదే విధంగా వైసిపి నాయకులు పడాల లక్ష్మణరావును, మాజీ పిఏసి ఏస్ డైరెక్టర్ టి.గోపిని మామిడి పరామర్శించి యోగ క్షేమాలు ను అడిగ్ తెలుసుకున్నారు ఇటీవలే మృతిచెందిన 8ఏళ్ల చిన్నారి బుద్దల నిత్యశ్రీ కుట్టంబాన్ని మామిడి పరామర్శలు చేశారు.మృతి చెందిన కుంటిబద్ర గ్రామ కళాకారుడు చౌడవరపు జోగినాయుడు కుట్టాంబాన్ని రాష్ట్ర వైసిపి టికె అధ్యక్షలు మామిడి శ్రీకాంత్ పరామర్శించారు. ఆయన వెంట వైసిపి నాయకులు ఏ.ఏం.సి మాజీ ఛైర్మెన్ గోగుల మాధవీ వరప్రసాద్‌నాయుడు వైసిపి నేత పిన్నింటి రామారావునాయుడు ఉన్నారు.

హద్దులు దాటిన హై లెవెల్ జూదం...!

- ఏజెన్సీ లే వీరి అడ్డా
- నిర్వాహకులు పరిసర వాసులే

విశాలాంధ్ర-ఆమదాలవలస : వలదు పానంబు జూదంబు వలదు వల దు అన్న పెద్దల మాటలను పట్టించుకో కుండా పెడదారిన పడుతున్నారు. విలా సాలకు అలవాటు పడ్డ వారి ఆనందాల ని గుర్తించి వ్యసనాల వైపు దారి మళ్లించి జూద క్రీడలో తేలి మునిగేలా నిర్వాహకు లు చేస్తున్నారు. వ్యసనానికి బానిస అ యిన వారు వీరి మాయలో పడి కోట్ల రూపాయల ఆస్తులు పాడు చేసుకుంటు న్నారు. ఈ జూద వ్యసనం ముదిరి హద్దు లు దాటి హై లెవలకు పాకింది. ఒక్కొక్క రోజు ఒక్కో ప్రాంతానికి ఈ క్రీడ పరిమిత మైంది. వ్యసనపరులను అక్కడకు నిర్వా హకులే చేర్చుతారు. నిర్వాహకులు కూ డా శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి చుట్టుపక్క ల వారు కావడం విశేషం. పక్కా ప్లాన్ తో జూదం ఆడించటం ఈ నిర్వాహకులకు వెన్నతో పెట్టిన విద్య. ఎంతటి అధికారినై నా ఇట్టే పట్టగల శక్తి సామర్థ్యాలు వీరిలో ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతాలను ఎంచు కొని బోర్డర్ కొండలు తోటలలో ఈ జూద క్రీడ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. గతంలో కర్రలు డిపోలో గుమస్తాగా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు మూడు జిల్లాల్లో బడా డాన్ గా మారాడు అని విమర్శలు విని పిస్తున్నాయి. వీరికి పాత స్నేహితులు మద్దతుగా నిలిచారు. వీరు రెండు కార్ల లో ఎవరికి వారుగా టీం తయారు చేసి అటు ఇచ్చాపురం నుంచి ఇట్టి విశాఖప ట్నం వరకు ఆటగాలను ఒకే ప్రాంతానికి చేర్చగల శక్తి సామర్థ్యాలు వీరిలో ఉన్నా యని తెలుస్తుంది. మంగళ బుధ వారా లు అలమండ గోచెక్కా ఏజెన్సీ ప్రాంతా ల్లో మతం వేయనున్నారు అని తెలిసిం ది. నిర్వాహకులు ఏడుగురు అయినప్ప టికీ వీరి కింద పనిచేసేవారు కనీసం 40 మంది ఉంటారని అంచనా. ఆటాడే ప్రదేశానికి సుమారు పది కిలోమీటర్ల దూరంలో వారి కార్లను విడిచి పెట్టాలి. అందుకు మార్గం కూడా వీరు ఏర్పాటు చేస్తారు. అక్కడ నుంచి మోటార్ బైక్ ల ద్వారా మరికొంత దూరం తీసుకెళ్లి అక్క డ నుంచి కాలిబాటన ఆట స్థలానికి మా ర్గం చూపుతారు. వీరికి ఒక్కొక్కరికి రోజు కు 500 చొప్పున అందించి మధ్యాన్ని కూడా ఇస్తారని తెలుస్తుంది. అలాగే రాత్రి మీద కొండ ప్రాంతాల నుండి వచ్చే సమ యంలో ఏదైనా ప్రమాదం సంభవించ కుండా చూసుకునే బాధ్యత కూడా నిర్వా హకులదే. అంటే వీరి వద్ద కొంత మొత్తా న్ని ఆటగాళ్ల డిపాజిట్ చేస్తారని తెలు స్తుంది. ప్రతిరోజు కోట్ల రూపాయలలో చేతులు మారుతాయి. పార్వతీపురం సరిహద్దు ప్రాంతంలో ఏజెన్సీ కొండ దారు లు పక్కన ఈ రెండు రోజులు జూద క్రీడ నిర్వహిస్తారు అని తెలియ వచ్చింది.

జూదం ఆడేందుకు ఏజెన్సీ లే అడ్డా... జూదం ఆడే వారిని ఒక చోటుకు చేర్చి ఆడే ప్రదేశాన్ని అప్పటికప్పుడు నిర్ణయి స్తారు. అక్కడికి వారిని వివిధ మార్గాల గుండా చేర్చి ఆట కొనసాగిస్తారు. ఏజెన్సీ ప్రాంతాలే అడ్డాగా మార్చుకొని జూదం ఆటను నడుపుతున్నట్లు తెలుస్తోంది. వీరు ఆడుతున్న ప్రదేశానికి పోలీసులు చేరుకోవాలంటే కనీసం గంట సమయం పడుతుంది. ఈ సమయంలో వారి కాప లాదారులు వెంటనే సమాచారాన్ని అందించి అక్కడనుండి ఆటగాళ్లను వేరే ప్రదేశానికి తరలిస్తా రని తెలుస్తోంది. అందుకోసమని బోర్డర్ లోని ఏజెన్సీ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు కొందరు ఆటగాళ్ల వాపోతున్నారు.

లక్షల్లో జూదం ఆడి బిక్షాధికారులై... అక్రమ వ్యాపారాలు, విలాసవంతమైన జీవితం గడిపేవారు, ముఖ్యంగా మాఫి యా వ్యాపారం చేసే వ్యక్తులు లక్ష రూపా యలు పెట్టుబడితో జూదం వాడేందుకు వెంపర్లాడుతున్నారు. దీంతో కొంతమంది బిక్షాధికారులై భార్యాబిడ్డలను, కుటుం బాలను విడిచిపెట్టి రోడ్డు పాలవుతున్నా రు. మాఫియా ముసుగులో కొంతమంది కోట్లకు పడగలెత్తి జీవనం కొనసాగిస్తున్న ట్లు తెలుస్తోంది. సుమారు 30 నుంచి 50 కార్లు వివిధ వాహనాలతో ఆట స్థలానికి చేరుకుంటారు. కొంతమంది మద్యం మరి కొంతమంది విందు పొందు ఇంకొంత మంది జూదంలో మునిగి తేలి ఆడుతా రు. ఆట ముగిసే సమయానికి వీరి ఎవరి కార్యక్రమాలు వారు పూర్తి చేసుకుంటా రని తెలుస్తోంది. గంజాయి వంటి మాదక ద్రవ్యాన్ని ఇతర జిల్లాల్లో వెక్కిరించినందు కు ఈ వాహనాల గుండానే తరలిస్తారని తెలిసింది. జూదం ముసుగులో గంజా యి తరలిస్తున్నట్లు కూడా ఆటలో డబ్బు లు పోగొట్టుకున్నోళ్లు చెబుతున్నారు. పేకాటలో లక్షల్లో విసిరి నేడు బిక్షాటనం చేసుకున్న వ్యక్తులు కళ్ళ ముందు కని పిస్తున్నప్పటికీ జూదం మోజులో పడి మరి కొంతమంది నిర్వాహకులను ఆశ్ర యించి ఆదే స్థలానికి అవలీలగా చేరు కుంటున్నారు. వీరికి ఒక పోలీస్ అధికారి సహకరిస్తున్నట్లు కూడా వార్తలు వినిపి స్తున్నాయి. శ్రీకాకుళం పరిసర ప్రాంతానికి చెందిన నలుగురు మరో పేటకు చెందిన ముగ్గురు అధికారులను యువతను నియంత్రించే పనిలో నిరంతరం పనిచే స్తుంటారని తెలిసింది. రోజుకి కోట్ల రూపా యలు చేతులు మారుతుంటాయి. వీరి లో కొందరే లక్ష అధికారులు అవగా మిగి లిన వారు బిక్ష అధికారులుగా నెత్తిన చేతులు వేసుకొని బయటకు వస్తుంటా రు. ఇటువంటి క్రీడను అరికట్టాల్సిన అధికారులు వారికి ప్రోత్సహించటం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆక్షేపిస్తున్నారు.

నిర్వాహకుల చాతుర్యం...! జూదము నిర్వహించేవారు గొప్ప చతురతను ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాంతాన్ని బట్టి ఆయా ప్రాంతంలో ఉన్న పోలీస్ అధికారులను స్థానికంగా కొంతమంది యువకులను ఆకట్టుకుని క్రీడ నిర్వహిస్తారని తెలిసింది. గతంలో ఆముదాలవలస పరిసర ప్రాంతాల్లోఈ జూదం నిర్వాహకులకు ఆర్థిక లాభాన్ని చేకూర్చినట్లు దీంతో వీరు ఈ క్రీడకి అంకితమై పని చేస్తున్నట్లు తెలుస్తుంది. కొత్త రోడ్డు నుండి నరసన్నపేట అక్కడ నుంచి పాలకొండ అటు నుంచి పార్వతీ పురం ఇటు మీదుగా విశాఖపట్నం ఇలా ఏ ప్రాంతంలో చూసినా జూద క్రీడాకా రులు వద్ద నిర్వాహకుల పేర్లు ఫోన్ నెంబర్లు సిద్ధంగా ఉంటాయి. నిర్వాహ కులు కొంతమంది మీడియా ముసుగులో వారిని ఆకట్టుకుని, మరి కొంతమంది సుపరిచితులైన పోలీస్ అధికారులను తోడు పెట్టుకుని పోలీసులను ఆకట్టు కోవడంలో వీరి చతురత గొప్పది అని తెలుస్తుంది.

జిల్లాలో కొత్త పోలీస్ బాస్ వచ్చిన నైట్ నుండి ఇటువంటి వారిపై ఉక్కు పాదం మోపడంతో వీరంతా ఏజెన్సీ ప్రాంతాల బాటపట్టారు. ఎక్కడ ఉన్న కొంతమంది అధికారులే వారికి దారులు చూపిస్తున్నా రని తెలుస్తుంది. అందుకుగాను నిర్వాహ కులు వారికి కొంత మొత్తాన్ని అందిస్తున్న ట్లు వినికిడి. ఏది ఏమైనప్పటికీ అటు కోరా పుట్నుండి ఇటు శ్రీకాకుళం అటు విశాఖపట్నం చెందిన పోలీసు అధికా రులు దృష్టి సారించి జూద క్రీడను నియం త్రించీ సిద్ధమవుతున్న బ్రతుకులను వారి కుటుంబాలను ఆదుకోవలసిన అవసర ము ఎంతైనా ఉంది.

ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయ రంగం గాడి తప్పింది

- పొలం బాట పట్టించడానికే ఈ 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం
- కోష్ట సభలో పేర్కొన్న ఎమ్మెల్యే, ఎంపీ

విశాలాంధ్ర-రణస్థలం : మండలం వ్యవసాయాన్ని లాభసాటి చేయాలనే సంకల్పంతో ఎన్డీఏ ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) పేర్కొన్నారు. కోష్ట పంచాయతీలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ లు మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. సాగులో పెట్టుబడులను తగ్గించడం దిగుబడి పెంచడం, ఆదాయం సాధించడమే లక్ష్యంగా పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. భూ ఆరోగ్యకార్డుల పంపిణీ, రాయితీపై సూక్ష్మ బిందు పరికరాలను అందజేస్తారని , వాటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కూటమి నాయకులు, జగన్నాథం నాయుడు, ప్రభాకర్, భానోజీ నాయుడు, హరి, అశిరినాయుడు, అధికారులు పాల్గొన్నారు.

ఐదు సంవత్సరాల్లో వైసీపీ చేసిన అభివృద్ధి ఏమిటి...

- తెలుగు రాష్ట్ర మహిళా కార్యదర్శి మెట్ట పద్మావతి

విశాలాంధ్ర-నందిగాం: వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో ప్రజలకు ఏం మంచి చేశారో టెక్కలి వైయస్సార్సీపి నాయకులు చెప్పాలని తెలుగు రాష్ట్ర మహిళా కార్యదర్శి మెట్ట పద్మావతి ప్రశ్నించారు. ఆమె మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చివరికి టెక్కలి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఇంటి ముందు రోడ్డు కూడా కింజరాపు అచ్చెన్నాయుడే వేయించారని గుర్తు చేశారు. ఈ విషయం వైసీపీ నాయకులు, కూటమి ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలను చూడలేక ప్రజలు కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయాలని చెప్పడం మానుకోవాలని పద్మావతి హితవు పలికారు. కొత్త ప్రభుత్వం వచ్చి 100 రోజులే అయిందని మేము చేసిన మంచి జనాల్లో ఉందని వైఎస్ఆర్సిపి నాయకులు ప్రాయచిత్తం చేసుకునే పనిలో ఉంటే ముంచే ప్రభుత్వమని అంటున్నారని, ఖబర్దార్ తిలక్ నీ మాటలు అదుపు చేసుకో నీ స్థాయి ఏంటో నీవు తెలుసుకో అచ్చెన్నాయుడుని విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. టెక్కలి నియోజకవర్గంలో ఇప్పుడు ఉన్న రహదారులు నీటి కొళాయిలు అన్ని మంత్రి అచ్చెన్నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలేనని అన్నారు. ఏదేదో ప్రెస్ మీట్ లు పెట్టి నోటికి వచ్చినట్లు మాట్లాడకుండా ఉండాలని సూచించారు. ఇప్పుడుఉన్న వైసీపీ ఇన్‌చార్జి మండల కార్యాలయంలో పైరవీలు ప్రభుత్వం భూములను పట్టాభూములుగా ఏర్పాటు చేసి రుణాలు పొందుతున్న మీరు అచ్చెన్నాయుడుకు విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు.

శ్రీశివానీ ఫార్మసీకి నాక్ ఏ గ్రేడ్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: శ్రీ శివానీ ఫార్మసీ కళాశాల (చిలకపాలెం) నాక్ ఏ గ్రేడ్ సాధించింది. ఈ మేరకు మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజా కిరణ్ మాట్లాడుతూ ఈ నెల 13,14 తేదీల్లో ముగ్గురు సభ్యులతో కూడిన నాక్ బృందం కళాశాలను సందర్శించి, కళాశాలలో మౌళిక సదుపాయాలు, లేబరేటరీ, సిబ్బంది పనితీరును పరిశీలిం చిందన్నారు. కళాశాల ఆవరణలోని హెర్బల్ గార్డెన్లో మొక్కలకు బార్ కోడింగ్ పద్ధతి నాక్ బృందాన్ని బాగా ఆకర్శించిందన్నారు. అలాగే ఇక్కడి సాంస్కృతిక కార్యక్రమాల తీరుపై ఈ బృందం సంతృప్తి వ్యక్తంచేసిందన్నారు. ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించడంతోనే నాక్ ఏ గ్రేడ్ సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు దుప్పల వెంకటరావు, కె.దుర్గాశ్రీనివాస్, ఎస్.శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీటీ చం ద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర-కవిటి: పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, ఆటంకాలు అధికమించేందుకు ఇది దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి బడగల దుర్గాప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలో గల కవిటి, జగతి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రోజుకు రెండు గ్రామాలలో ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. అనంతరం కవిటి, జగతి గ్రామాలలోని స్థానిక వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. పొలంలో ఉన్న పురుగు, తెగుళ్ళు పరిశీలించి పురుగు మందులు వాడకం తదితర అంశాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖద్వారా ఎరువులు వినియోగం, ఎరువులు సరఫరా, యాంత్రీకరణ, ఉద్యాన పథకాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు శ్రీ కళ్యాణ్, మాదిన.సమన్వయ, ఎంపీఈఓ లలిత కుమారి, విశ్రాంత డిఎస్పి, జనసేన నాయకులు ఎస్ వి వి ప్రసాద్ రావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు

బెందాలం.రమేష్, మాజీ వైస్ ఎంపీపీ భావన నారాయణమూర్తి, పూడి హరినారాయణ, భావన చందనం, గార.గిరి, బెందాలం కామరాజు, లక్ష్మీ ప్రసాద్, సీతారాంమూర్తి, తమరాల హరి, పూడి ప్రసాద్, పూడి ప్రవీణ్, వేంకటేశ్వరరావు, అరంగి. అనిల్, సురేష్, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తండ్రిపై కుమారుడు దాడి... కేసు నమోదు

విశాలాంధ్ర-నందిగాం : మండలం కనితివూరు గ్రామానికి చెందిన అన్నిపు మోహనరావు పై ఆయన మూడో కుమారుడు విజయానందం దాడి చేసి గాయపరిచాడు. ఎస్సై షేక్ మహమ్మద్ అలీ తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. మోహనరావుకి ముగ్గురు కుమారులు ముగ్గురికి ఇల్లు పంపిణీ చేశారు. నాకు వేరే ఇల్లు కావాలని ఇక్కడ సంతకం పెట్టాలని విజయనందం ఒత్తిడి తెచ్చాడు. అందుకు తండ్రి ఒప్పుకోకపోవడంతో మంగళవారం దాడి చేసి గాయపరిచారు. మోహన్రావుకు చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. మోహన్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయానందం పై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలి

- వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల ప్రత్యేకధికారి మధుబాబు

విశాలాంధ్ర-మెలియాపుట్టి : గ్రామాలలో రైతులు సాగుచేస్తున్న వ్యవసాయాన్ని ఎప్పటికప్పుడు సిబ్బంది సూచనలు, సలహాలు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకునేందుకు వీలు చేకూరుతుందని మండల ప్రత్యేకధికారి, పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధుబాబు అన్నారు. మండల వ్యవసాయధికారి దానకర్ణుడు నేతృత్వంలో మెలియాపుట్టి మండలంలో గల పరశురాంపురం గ్రామంలో మంగళవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవగాహన మరియు వ్యవసాయాన్ని లాభసాటుగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని ప్రతి మంగళ, బుదవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమంగా నిర్వహించడం జరుగు తుందన్నారు. వరి పంట పొలాలకు పొటాష్ లోపం ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ప్రతి రైతు ఎకరానికి 25 కేజీల పొటాష్ విధిగా వాడాలని, అనేక అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూనే డ్రోన్ టెక్నాలజీ గురించి రైతులకు దానకర్ణుడు వివరించారు.

అంతకుముందు రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వ్యవసాయధికారి దానకర్ణుడు, మాజీ మండలధ్యక్షులు సలాన మోహనరావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్, మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు, మండల ఉపాధ్యక్షులు సవర ఆదినాయుడు, మండల టిడిపి అధ్యక్షులు భాస్కరగౌడ్ ఎంపీటీసీ ప్రతినిధులు సంబాల వెంకట్రావు, డాక్టర్ కదంబాల పైడిరాజు, సర్పంచ్లు తెంబూరు ప్రసాదు, ఈశ్వరరావు, జనసేన, టీడీపీ నాయకులు సవర రామ్మూర్తి, తిరునగరి ప్రసాదు లక్ష్మీపురం కిరణ్, గుమ్మడి బుజ్జి, బద్రి వినోద్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు శరత్ కుమార్ రెడ్డి, నవీన్ కుమార్, ధరన్ కుమార్, నరేంద్ర కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నియోజకవర్గ అండర్- 14 పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా, శారీరకంగా ఉల్లాసం ఏర్పడుతుందని, అలాగే సమాజంలో క్రీడాకారులకు మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ఉప్పాడ శాంతారావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్. ఎం, ఎస్. సాయి శ్రీనివాస్ శర్మ, తొగరామ్ హెచ్ఎం, యాళ్ల పోలినాయుడు, టిడిపి ప్రతినిధులు, గోద్దు చిట్టిబాబు, మెండ రాంబాబు, శిమ్మ చంద్రశేఖర్, బోయిన సతీష్, బలగ ప్రహర్ష కుమార్, శిమ్మ జగన్నాథం, పుచ్చల కల్పన, బలగ భారతి, అడపా చంద్ర శేఖర్, పీడీలు, కె. గోపి, రెడ్డి రవి, ఆనందరావు, ఎం. నీలం, బి. భుజంగరావు, ఎస్. లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇది మంచి ప్రభుత్వం ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం దూగాన పుట్టుగ, జగతి పంచాయతీలోగల చిన్న మెలియాపుట్టుగ, బట్టివాని పాలెం, బొన్నపుట్టుగ, బద్దవీధి, జి బెలగాం గ్రామాలలో మాజీ జడ్పిటిసి సభ్యుడు పొందల కృష్ణారావు, జనసేన నాయకులు విశ్రాంత డిఎస్పి ఎస్ వి వి ప్రసాద్రావు, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ పట్నాయక్ ల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్ని విధాల ప్రజలు నష్టపోయారని విమర్శించారు. అదేవిధంగా టిడిపి పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని అలాగే పింఛన్లు అన్ని వర్గాల వారికి అందిస్తున్నామని అలాగే దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని దాన్ని మహిళలు సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణి చంద్రప్రకాష్, బాసు రౌల్లో, ఆర్ శ్రీనివాసరావు పట్నాయక్, దిక్కల బాబురావు, భావన నారాయణమూర్తి,తమరాల హరనాద్, పూడి ప్రవీణ్, భావన కామేష్, దూగాన కృష్ణారావు, దూగాన దివాకర్, సిసింద్రీ బంజు ఢిల్లీ రావు లక్ష్మణరావు మోహన్ రావు, డిజిటల్ అసిస్టెంట్ విజయ్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులను ధిక్కరించిన ఇసుకాసురులు

- లారీలను అడ్డుకున్న నిర్వాహకులు
- సీజ్ చేసిన ఇసుక కట్టడాలకు తరలింపు

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండలంలో సీజ్ చేసిన ఇసుకను ప్రభు త్వ కట్టడాలకు తరలించేందుకు అధికా రులు ఉపక్రమించగా ఇసుకసురులు అధికారులను అడ్డుకొని ఇసుక తరలింపు తగదని అధికారులను నిలదీశారు. ఎమ్మార్వో రాంబాబు రెవిన్యూ అధికారి సమక్షంలో ఇసుక నిర్వాహకులు వాగ్వా దానికి దిగారు. ఆమదాలవలస మండ లం నిమ్మతొర్లు వాడ నాగావళి నదీ పరి వాహక ప్రాంతం పాతూరు వద్ద 90 క్యూ బిక్ మీటర్లు, చేపనిపేట వద్ద 70 క్యూబిక్ మీటర్లు సీజ్ చేసిన ఇసుకను డిసిలిటే షన్ పాయింటల్లకు తరలించేందుకు వ చ్చిన సచివాలయ సిబ్బందిని అడ్డుకు న్నారు. దీంతో ఎమ్మార్వో, ఎస్సై వెంకటేష్ సిబ్బందితో అక్కడికి చేరుకొని ఘర్షనకు దిగిన ఇసుక వ్యాపారులు ను వారించి ఇసుకను తరలించేందుకు ప్రయత్నించా రు. ఒక్క నిమ్మతొర్లువాడ కాకుండా తొగ రాం, దూసి ఏరియా నుండి ముందుగా సీజ్ చేసి తరలించాలని ఇసుకాసురులు అధికారులతో వాదించారు. అలాగే చేప ని పేట వద్ద ఉన్న ఇసుకను ముందుగా తరలించాలని పట్టుబట్టారు. దీంతో అధి కారులు చేపని పెట్టవద్దు జెసిబి టిప్పర్ల తో చేరుకొని అక్కడ ఉన్న ఇసుకను గా జులు కొల్లి వలస ప్రాంతంలోని గృహ నిర్మాణాలకు ప్రభుత్వ భవనాల నిర్మాణా లకు తరలించారు. అనంతరం కొత్తవలస వద్ద ఉన్న 90 క్యూబిక్ మీటర్లు తీసుకుని కూడా తరలిస్తామని ఎమ్మార్వో రాంబా బు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రతిరోజు నాగావళి నది నుంచి ట్రాక్టర్లతో ఇసుకను బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉంచి రాత్రి సమయాల్లో లారీలతో తరలిస్తున్నట్లు తెలిసింది. ప్రతిరోజు నది పరివాహక ప్రాంతం నుంచి సుమారు వందల లారీ లు ఇసుక అధికార ప్రతిపక్ష నాయకులు ఉమ్మడి ప్రణాళిక ద్వారానే తరలిపోతోం దన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం విధించిన నిబంధనలను అతిక్రమించి దర్జాగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా రు. ముందు వరుసలో గతంలో చేసిన వారిని ఉంచి టిడిపి వారు వెనుక వరుస నుంచి మద్దతు ఇస్తున్నారని తెలిసింది. నియోజకవర్గ ప్రతినిధి ఎమ్మెల్యే దృష్టికి ఇసుకపై జరుగుతున్న అక్రమాలన్నీ వచ్చాయని వీటిపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఆలోచన చేస్తున్నట్లు తెలి సింది. అందులో భాగంగానే సోమవారం రాత్రి మైన్స్ అధికారులతో మండల అధి కారులు కలిసి సుమారు 160 క్యూబిక్ మీటర్లు ఇసుకను సీజ్ చేసి డిసిల్టేషన్ పాయింట్లకు తరలించేందుకు అధికా రులు సన్నద్ధమయ్యారు.

ఉచిత మెగా పశువైద్య శిబిరం

విశాలాంధ్ర-టెక్కలి : నియోజకవర్గ కోటబొమ్మాళి మండలం చిట్టివలస గ్రామంలో శ్రీకాకుళం జిల్లా పశు గణాభివృద్ధి వారి సౌజాన్యంతో సంపతిరావు భారతమ్మ అధ్యక్షతన ఉచిత మెగా పశు వైద్య శిబిరం, గర్భకోశ చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పిఎసిఎస్ కింజరాపు హరివరప్రసాద్, జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ ఆర్ మురళీధర్, జిల్లా పశుగణాభివృద్ధి ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ సత్యప్రకాష్, టెక్కలి డివిజన్ ఉప సంచాలకులు జయరాజ్ పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాధి సంక్రమిస్తే తీసుకోవలసిన నివారణ చర్యలు పై వివరించారు. ప్రభుత్వం ఉచితంగా వేయిస్తున్న గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి దూడలను తీసుకువచ్చిన ప్రతి రైతుకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డాక్టర్ ఎం లోకనాథం, పశు వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ప్రజ్ఞ చైతన్య, డాక్టర్ రాధాకుమారి, పశు వైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు, రాజ నమస్తే నేను అండి రామ్ చరణ్ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్టర్‌గా తులసీదాస్



విశాలాంధ్ర-రణస్థలం : మండల సబ్ రిజిస్టర్‌గా వి తులసీదాస్ నియమితులయ్యారు. ఈయన మంగళవారం బాధితులు స్వీక రించారు. భీమిలి నుంచి సాధారణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేసిన కే వేణు సబ్ రిజిస్టర్ రాజాంకు బదిలీ అయ్యారు.

డ్రోన్ రంగంలో పెరుగుతున్న ఉపాధి అవకాశాలు

- వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని



విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఇటీవల కాలంలో డ్రోన్ టెక్నాలజీ రంగంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతున్నాయని వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో పరిశోధన అభివృద్ధి కేంద్రం, రోసిన్ ప్రైవేటు లిమిటెడు చెం దిన ఇన్నోవేటివ్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీ (ఐసీడీటీ)తో కలిసి ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ప్రత్యేక శిక్షణా కార్య క్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రోన్ పైలెట్ రంగంలో ఉపాధి పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఐసీడీటీకు చెందిన ఆపరేషనల్ హెడ్ పి.సాయినాథ్, మనోహర్, ఆర్ అండ్ డీ ఇంజనీర్లు కె. జ్యోతి, వి. పావని మాట్లాడుతూ డ్రోన్ రంగంలోనికి ప్రవేశించాలనుకునేవారికి ఈ శిక్షణతో ప్రాథమిక అంశాలపై పట్టు లభిస్తుందన్నారు. ఈ తరహా శిక్షణ పూర్తిచేసినవారికి టెలికాం, భవన నిర్మాణాలు, రక్షణ, వ్యవసాయం తదితర రంగాల్లో ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ఆర్ అండ్ బీ డీన్ డాక్టర్ ఎన్.లోకేశ్వరి తదితరులు మాట్లాడారు. ఆర్ అండ్ డీ సహాయ డీన్ డాక్టర్ ఎస్.మధులత, ప్లేస్మెంట్ అధికారి కె. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల నిర్వాదీణలో లోపాలుంటే క్షమించేదిలేదు

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-టెక్కలి : అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్న స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవ జాతరలో ఎటువంటి లోపాలు కనిపించిన సంబందిత అధికారులుపై చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ లతో కలిసి కొత్తమ్మతల్లి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా కొత్తమ్మతల్లిని దర్శించుకొని స్థానికులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. గాలిగోపురం మరమ్మత్తులు, ఆలయానికి రంగులు తొలితగతిన పూర్తిచేయాలని, వాహన పార్కింగ్‌లు, సాంస్కృతిక, సాంస్కృక కార్యాక్రమాలు నిర్వహించే స్థలాలను, పోలీస్, రెవెన్యూ సంయుక్తంగా పరిశీలించి ఎవ్వరికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చేడాలని, అన్ని చోట్ల బారీ కేట్లు ఏర్పాటు చేయాలని, అమ్మవారికి రెండుమీటర్లు పొడవునా రేకు షెడ్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. కొత్తపేట నుంచి కోటబొమ్మాళి చివరి వరకు విద్యుత్ అలంకరణ, అవసరం ఉన్న చోట సీసీ కెమెరాలు, బాయో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అదికారులను సూచించారు. ఏఏ అవసరాలు ఉన్నాయో తమకు తెలియజేస్తే సమకూర్చుతానని, భోజనాలు, ఉచిత ప్రసాదాలు వచ్చిన భక్తులను బట్టి సరిపడా అందజేయాలని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి

వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గడ్డెమ్మ, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, తహసీల్దార్ అప్పలరాజు, ఆలయ ఈవో రాధాక్రిష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ తదితరులు ఉన్నారు.

భావ వ్యక్తీకరణ నైపుణ్యంతోనే ఉజ్వల భవిత

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: భావవ్యక్తీకరణ, భాషపై పట్టు సాధిస్తే ఏ రంగంలోనైనా ఉజ్వల భవిత సాధ్యమని వాల్వో కార్లు కంపెనీ సీనియర్ ఇంజనీర్ కంచరాన సహజ (స్టాక్ హోమ్, స్వీడన్) అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో ఎంకాం, ఎంబీఏ విద్యార్థులను ఉద్దేశించి మంగళవారం ఆమె మాట్లాడారు. సాఫ్ట్ స్కిల్స్, మేనేజ్మెంటు స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుతాలు సృ ష్టించవచ్చన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పుష్కలంగా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొనేలా యువత నైపుణ్యాలను పెం పొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఈ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.సంతోష్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.